TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 50 మంగళవారం, మార్చి 17, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# నందిని సిధారెడ్డి

## తెలంగాణ గర్వించదగ్గ కవి



**హైదరాబాద్, మార్చి 16 :** ప్రముఖ తెలంగాణ కవి, రచయిత నందిని సిధారెడ్డికు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు 2025 వచ్చిన నేపథ్యంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నందిని సిధారెడ్డిని అభినందిస్తూ కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నందిని సిధారెడ్డి దీర్ఘ కవితా సంపుటి 'అనిమేష', కరోనా సమయంలో ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాన్ని, ముఖ్యంగా మానవ సంబంధాల విచ్ఛిన్నతలను హృద్యంగా చిత్రీకరించడం ద్వారా ఈ అవార్డు పొందడం గొప్ప విషయయని తెలిపారు.తెలంగాణకు గర్వకారణం.ఈ సందర్భంగా నందిని సిధారెడ్డిపై ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ మట్టివాసన తెలిసిన కవి నందిని సిధారెడ్డి అని పేర్కొన్నారు. తన సాహిత్యం తెలంగాణ జీవితాన్ని అక్షరబద్ధం చేసిందని, తెలంగాణ ప్రజలకు గర్వకారణంగా నిలిచిందని చెప్పుకొచ్చారు. నందిని సిధారెడ్డి తెలంగాణ గర్వించదగ్గ కవి మాత్రమే కాక, మానవ సంబంధాలు, సామాజిక సమస్యలు, ప్రజల జీవిత అనుభవాలను సృజనాత్మకంగా చిత్రించే ప్రతిభావంతమైన రచయిత అని కేసీఆర్ అభిప్రాయపడ్డారు.మంజీరా రచయితల సంఘం.మెదక్ జిల్లాకు కేంద్రంగా ఏర్పాటైన మంజీరా రచయితల సంఘం ద్వారా నందిని సిధారెడ్డి అన్నివర్గాల ప్రజల సమస్యలు, సామాజిక సమానత్వం కోసం రచనలు చేశారని కేసీఆర్ తెలిపారు. తన కలను, భావాలను కవిత్వ రూపంలో ప్రజల ముందుకు తీసుకొచ్చారని అన్నారు. ఇది తెలంగాణ ప్రజలకు ఆలోచనాత్మక మార్గదర్శకత్వం ఇచ్చే ప్రయత్నంగా, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే విధంగా ఉందని కేసీఆర్ తెలిపారు.

# అసెంబ్లీ హాజరు విషయంలో ఎమ్మెల్యేలు

# నిర్లక్ష్యం వహించొద్దు

**హైదరాబాద్, మార్చి 16:** ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. (సోమవారం) సీఎల్పీ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరై, మాట్లాడారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.ప్రతిపక్షంలో మనకు సమయమివ్వలేదు..కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు.



సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశం చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదు..ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. ఆది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఫలక్‌నుమాలో అగ్నిప్రమాదం

## పక్కనే ఇండేన్ గ్యాస్ గోడాం

**హైదరాబాద్, మార్చి 16:** హైదరాబాద్ నగరంలోని ఫలక్‌నుమా ప్రాంతంలో (సోమవారం) అగ్నిప్రమాదం జరిగింది. ఫలక్‌నుమా ఫరూఖ్‌నగర్‌లోని బస్‌డిపో సమీపంలో ఉన్న సోఫాల తయారీ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం నెలకొంది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం



అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఒక్కసారిగా మంటలు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సోఫాల తయారీ షాపులో మొదలైన మంటలు వేగంగా వ్యాపించాయి. అక్కడ ఎక్కువగా ఫోమ్, చెక్క సామగ్రి, ఫర్నిచర్ వస్తువులు ఉండటంతో మంటలు వేగంగా విస్తరించాయి. సోఫాల తయారీ దుకాణంలో ప్రారంభమైన మంటలు పక్కనే ఉన్న ఫర్నిచర్ షాపు, ఇతర చిన్న దుకాణాలకు కూడా వ్యాపించాయి. దీంతో అక్కడి వ్యాపారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. కొన్ని దుకాణాల నుంచి వస్తువులను బయటకు తీసి నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నాలు.సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం ప్రారంభించారు. అగ్నిమాపక సిబ్బందితో పాటు స్థానికులు కూడా మంటలను ఆర్పేందుకు సహకరించారు. మంటలను నియంత్రించేందుకు ఫైర్ ప్రయత్నించారు. ఫోమ్, చెక్క వంటి పదార్థాలు ఎక్కువగా ఉండటం వల్ల మంటలు పూర్తిగా అదుపులోకి రావడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## తిరువూరు కేంద్రంగా మండలాల పరిధిలో జోరుగా సాగుతున్న

# ఆన్లైన్ క్రికెట్ బెట్టింగులు





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.17**

తిరువూరు కేంద్రముగా మండలాల్లో గత కొన్ని రోజుల నుంచి జోరుగా సాగుతున్న ఆన్లైన్ క్రికెట్ బెట్టింగులు అవినీతి అక్రమ జోధాలను అడ్డుకొని కాపాడవలసినటువంటి కాఖీలే ఈ బెట్టింగులకు ఆసరాగా నిలుస్తూ ఈ బెట్టింగుల్లో పాల్గొంటున్నారని కూడా ఆరోపణ లు లేకపోలేదు! తిరువూరు సర్కిల్లో గత సంక్రాంతి పండుగ నుంచి ఒక వైపు నుండి ఏపీ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన సమయంలో కూడా కాఖీలు రెవెన్యూ కలిసి కోడి జూదపందేలను సాగిస్తే ఇప్పుడు గత కొద్ది రోజుల నుండి తిరువూరు నియోజవర్గం కేంద్రముగా మండల పరిధిలో పేకాట జోధా రాయుళ్లే కాకుండా విచ్చలవిడిగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగులు లక్షలలో నిర్వహిస్తున్నట్లు పలు ఆరోపణ లేకపోలేదు అందుకు కారణం కొందరు అవినీతి అధికారుల జేబులు నింపుకోవడం కోసమే కారణమని పలువురు వాపోతున్నారు

మరికొన్ని నిజాలు మరో సంచికలో

## ఇరాన్ సరిహద్దులు దాటొద్దు- భారత పౌరులకు ఇండియన్ ఎంబసీ హెచ్చరిక!?



**అమెరికా-ఇజ్రాయెల్:** ఇరాన్ మధ్య యుద్ధం మొదలై 17వ రోజుకు చేరుకుంది. పశ్చిమాసియాలో పరస్పర దాడులతో ఇంకా ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇరాన్ మిలిటరీ సదుపాయాలు, చమురు క్షేత్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్, అమెరికా దాడులు చేపడతుండగా, ఇరాన్ కూడా ఏమాత్రం తగ్గకుండా ప్రతీకారదాడులు కొనసాగిస్తోంది. పశ్చిమాసియాలో కొనసాగు తున్న యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో సోషల్ మీడియాలో తప్పుదారి పట్టించే వీడియోలు పోస్టు చేసినందుకు యూఏఈ అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. మొత్తం 35 మందిని అరెస్ట్ చేయాలని ఆదేశించగా, అందులో 19 మంది భారతీయులు కూడా ఉన్నట్లు వెల్లడైంది. పాటు లక్ష దిర్హామ్ జరిమానా విధించే అవకా శం ఉంటుంది.ఇరాన్ ప్రతీకారంగా భీకర దాడులకు పాల్పడు తోంది. దుబాయ్ ఎయిర్ పోర్టు సమీపంలో ఓ ఇంధన ట్యాంక్‌పై డ్రోన్‌తో దాడి చేసింది.

# కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం



**హైదరాబాద్ :** కృష్ణా , గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతున్న కాంగ్రెస్ సర్కార్ చోద్యం చూస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. అసెంబ్లీలోని బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.రేవంత్ రెడ్డి ఆంధ్రాకు దాసోహమై తెలంగాణను చంద్రబాబుకు తాకట్టు పెట్టారని ఆరోపించారు. గోదావరి, బనకచర్లపై ఢిల్లీ మీటింగ్ మినిట్స్ వచ్చి నెల దాటినా అందులో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మొద్దు నిద్ర వీడి నీటి హక్కులను కాపాడాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.లేఖల డ్రామాలు కట్టిపెట్టాలని సూచించారు. ఏపీ ప్రభుత్వం పోలవరం -- నల్లమలసాగర్ ప్రాజెక్టు కట్టి తీరుతామని ఏపీ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో పేర్కొంటే, దీనికి దీటుగా సమాధానం చెప్పాల్సిన తెలంగాణ ప్రభుత్వం కనీసం పోలవరం -- నల్లమలసాగర్‌ను అడ్డుకుంటాం, కృష్ణా -- గోదావరిలో చుక్క నీరు కూడా వదులుకోమని తెలంగాణ గవర్నర్ ప్రసంగంలో ఎందుకు చెప్పలేదని నిలదీశారు.

## అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ

# విగ్రహావిష్కరణ


**అమరావతి:** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర రాజధాని అమరావతిలో ఆయనకు ఘన నివాళి అర్పించనున్నారు. తుళ్లూరు సమీపంలో ఏర్పాటు చేసిన 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఈరోజు ఉదయం 11:30 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు ఆవిష్కరించనున్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారు.అమరజీవి త్యాగానికి ప్రతిరూపంఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని 58 అడుగుల ఎత్తులో రూపొందించడం విశేషం. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 6.8 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న స్మృతివనంలో ఈ భారీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అమరావతి ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న తొలి భారీ విగ్రహం ఇదే కావడం గమనార్హం.ఈ విగ్రహ తయారీలో సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించారు. దీని కోసం దాదాపు 26 టన్నుల కాంస్యం 42 టన్నుల ఇనుమును వినియోగించారు. అమరజీవి జయంతి వేడుకలను పురస్కరించుకుని స్మృతివనం వద్ద భారీ ఏర్పాట్లు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది.సచివాలయంలో కీలక సమీక్షవిగ్రహావిష్కరణ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం 1:45 గంటలకు సచివాలయానికి చేరుకుంటారు. అక్కడ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీ) వేదికగా అధికారులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు.

## విజన్-2047తో 3 ట్రిలియన్ డాలర్ల

# ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేవిధంగా బడ్జెట్ ఉంటుందని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నుంచి ప్రారంభమైన సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ శివప్రపాత్ శుక్లా సుదీర్ఘంగా ప్రసంగించారు. ఆయన స్పీచ్‌లో ముఖ్యాంశాలివే.క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ : ప్రజా కేంద్రీకృత పాలన అనేది ప్రభుత్వ విధానమని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. విజన్–2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్ రూపొందించామన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరిందన్న ఆయన క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందన్నారు. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్? అనుసరిస్తున్నామన్నారు. 2031 నాటికి పట్టణ జనభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా వేస్తున్నామన్నారు. జీహెచ్?ఎంసీని ఇటీవలే మూడు కార్పొరేషన్లుగా హైదరాబాద్ మెట్రోపాలిటన్? ప్రాంతంను నాలుగు కమిషనరేట్లుగా విభజించామన్నారు. హైడ్రా సంస్థ ద్వారా రూ.60 వేల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడుకున్నామన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు: ఐక్య తల్లిదండ్రుల సంఘం



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐక్య తల్లిదండ్రుల సంఘం మహిళా శిశు సంక్షేమ విభాగం జిల్లా చైర్మన్ భీమవరపు మాలతి ఆధ్వర్యంలో, కొత్తగూడెం పట్టణ కమిటీ అధ్యక్షురాలు గుమ్మడి శాంత అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కొత్తగూడెం కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ జడ్జి మెండు రాజమల్లు హాజరై మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు అనేక చట్టాలు అందుబాటులో ఉన్నాయని, మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి న్యాయం పొందాలని అన్నారు. మహిళలకు విద్య అందితే కుటుంబం మాత్రమే కాక సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్నాకర్ మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణ సమాజ అభివృద్ధికి ముఖ్యమని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా చైర్మన్ భీమవరపు మాలతి మాట్లాడుతూ మహిళల భద్రత, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై మహిళలకు అవగాహన కల్పించడం మన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోగాని శ్రీనివాస్, మాలోతు బాలు, హథీరామ్ నాయక్, ఆర్తి మక్కడ్, పామర్తి అంకినీయుడు ప్రసాద్, మునీల, రత్నకుమారి, మాధవి లత తదితరులు పాల్గొన్నారు. అలాగే గుమలాపురం సత్యనారాయణ, బోని శారద, కురిమెళ్ళ శంకర్, వేణు మహేష్, నయీం మరియు పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు.

# ముడుమాల్. నుండి గుడెబల్లూరు. వరకు. రోడ్డు పనులు ప్రారంభం.



**మన మహతినిస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం ముడుమాల్ నుండి గుడెబల్లూరు వెళ్ళే బిటి రోడ్డు గుంతలు పడ్డాయి. దింతో స్థానిక ఎమ్మెల్యే మంత్రి వాకిటి శ్రీహరి ప్యాచ్ వర్క్ పనులకు నిధులు విడుదల చేసినట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడుగు వెంకటేష్ అన్నారు. ప్యాచ్ వర్క్ పనులు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గడుగు వెంకటేష్ ప్రారంభించి మాట్లాడరు. ముడుమాల్ నుండి గుడే బాల్లూరు వెళ్ళే రోడ్డు ప్యాచ్ వర్క్ లకు గాను నాలుగు లక్షల ఏబై వేల రూపాయలు విడుదల చేసినట్లు అయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ వెంకటేష్, దండ రాఘవేంద్ర, తాయప్ప, బీమ్ శంకర్, మడగూ తయాప్ప, కంద్రు లింగప్ప, కంద్రు తయాప్ప, తదితరులు పాల్గొన్నారు.

# గుడెబల్లూర్ లో ఘనంగా.స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు.




**మన మహతి న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా** కృష్ణా మండలశీ లోని గుడేబల్లూరు గ్రామంలోని మార్గదర్శి విద్యాలయంలో సోమవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి ఒకరోజు విద్యార్థులకు పాఠాలు బోధించి స్వయం పరిపాలన దినోత్సవంను ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్గా సి. మాధురి. డీఈఓ గా శివశంకర్, డిప్యూటీడీవో నవీన్, ఎంఈఓ గా సుస్మిత, ప్రధానోపాధ్యాయులుగా శివకుమార్, పాఠశాల కరస్పాండెంట్ నితిన్, పి ఈ టి గా జనార్ధన్, జయ ప్రకాష్, జై కృష్ణ, విష్ణువర్ధన్ ,తిరుమలేష్, తారక్ ,పవన్ కుమార్ ,రాజేశ్వరి ,రాధిక, అంకిత ,భ్రమరాంబిక ,సురేఖ ,మహేశ్వరి ,భూమిక ,త్రివేణి, ఉపాధ్యాయులు తదితరులు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించిన విద్యార్థులకు పాఠశాల తరపున బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి నరసింహులు, మేనేజ్మెంట్ అధ్యక్షులు జి ప్రహ్లాద రెడ్డి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు పూజారి లక్ష్మణ్, మాగనూరు మార్గదర్శిపాఠశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్ రెడ్డి, గుడేబల్లూరు పాఠశాల ప్రిన్సిపాల్ భీమ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, చైత్ర మేడం, నవీన్ కుమార్ రెడ్డి ,లక్ష్మణ్, ఊర్మిళ, భవాని, రేణుక,వర్ష ,నికిత ,మహేశ్వరి, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.


# గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**మన మహతి న్యూస్ పినపాక**
పినపాక మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో గిరిజన ఇంజనీరింగ్ శాఖ ద్వారా మంజూరు అయిన బీటీ రోడ్ల నిర్మాణ పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. మంజూరు అయిన అన్ని పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్, ఏఈ శ్రీనివాస్‌లకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు. గ్రామాల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడితే ప్రజలకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీ తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి ఎన్నిక.

**పగడాల కిషోర్ గారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం**



గత 17సంవత్సరలుగా అయ్యప్ప, భవాని, శివ, మాలదారులకు ప్రతి సంవత్సరం 80 రోజులు నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న మన ఖమ్మం జిల్లా వాసి అయినటువంటి శ్రీ శ్రీ తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి గారికి రాష్ట్ర జాతీయ కమిటీ వారు ఈ పదవిని అప్పగించారు. నా ప్రాణం ఉన్నంతవరకు మాల ధారణ చేసిన ప్రతి వ్యక్తికి 80 రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తానని ప్రతిజ్ఞ భూమి ఎన్నో ఎదుదులుకులు ఎదురైనా బెదరక ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న రాంప్రసాద్ గురుస్వామి వారికి ఈ పదవి తగ్గటం జిల్లా వాసుల్లో ఆనందం నిండింది. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే మాట్లాడుతూ ఓ గొప్ప వ్యక్తిని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని ఈ ఎన్నిక మనం ఎన్నుకున్నది కాదని స్వయానా అయ్యప్ప స్వామియే ఎన్నుకున్నారని, ఇంకా ఎంతోమందికి సేవ చేసే మార్గం ఆ అయ్యప్ప చూపించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సీమ నరేందర్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అయ్యప్ప స్వాములకు ప్రతి సంవత్సరం నిత్య అన్నదానం నిర్వహిస్తున్న రాంప్రసాద్ గురుస్వామి లాంటి గొప్ప వ్యక్తిని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణంగా భావిస్తున్నామని, ఇంకా ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహించి తమ సంస్థను ఇంకా ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా గౌరవ సలహాదారు పగడాల కిషోర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయునిగా పనిచేసి పదవీ విరమణ పొంది నిత్యం అయ్యప్ప నామ స్మరణతో ఉండే శ్రీ తాండ్ర రాంప్రసాద్ గారు నిత్యం అయ్యప్ప మాలదారుల భిక్ష కోసం తాపత్రయపడే ఓ గొప్ప మనసున్న మహానుభావులు మన ఖమ్మం జిల్లాలో ఉండటం మన ఖమ్మం జిల్లా వాసుల అదృష్టంగా నా అదృష్టంగా భావిస్తున్నాను. నిత్యం వందలాది వేలాది మందికి నిత్య అన్నదానం చేస్తూ ఆ కార్యక్రమంలో మమ్మల్ని కూడా భాగస్వాములు చేస్తూ ముందుకు కొనసాగిస్తున్న గురువుగారికి ఖమ్మం జిల్లా తరపున పాదాభివందనాలు. ఈ కార్యక్రమన్ని పగడాల కిషోర్ గారు ఆధ్వర్యం లో తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి గారు ావదీాణుూా స్టేట్ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు రాజ్ దేశపాండే గారు, వాసు గురుస్వామి, నాగ రమాచారి, కట్టా నరసింహారావు,యాసా దీపా, చండీప్రియా, గోపాలరెడ్డి, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాల ప్రవేశ పోటీలను ప్రారంభించిన సహాయ గిరిజన సంక్షేమ అధికారి చంద్రమోహన్

**మన మహతి న్యూస్ పాల్వంచ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు సోమవారం క్రీడా పాఠశాల ఎంపికల పోటీలను జండా ఊపి ప్రారంభించిన దమ్మపేట సహాయ గిరిజన సంక్షేమ అధికారి ఎస్ చంద్రమోహన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపికలు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. పోటీలకు వచ్చిన విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు.
అనంతరం ఏఎస్ఓ వెంకటనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాటరీ టెస్ట్ ఫిజికల్ ఫిట్నెస్ టెస్ట్ నిర్వహించారు. కిన్నెరసాని క్రీడా పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలలో మొత్తం బాలురు 66మంది,బాలికలు 35 మంది పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు ఈనెల 28 29 30 తేదీలలో తుది ఎంపికలు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎన్ చందు,జిల్లా సహాయ క్రీడాధికారులు ఎస్.నాగేశ్వరరావు,కొమరం వెంకటనారాయణ, పిడి లుబాలసుబ్రమణ్యం,రమేష్ రామారావు,రాం బాబు, పి ఈ టి లుగోపాలరావు,ముత్తయ్య, రాంబాబు, బాబురావు, సంపత్,కృష్ణారావు, వెంకటేశ్వర్లు,అంజయ్య,కోచ్ లు వాసు,ప్రసాద్,సంజిత్ మండల్,ఎ.దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి

**- సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు**




**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం. మాగనూర్ మండలం. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని మార్చి 16న సోమవారం రోజు చలో హైదరాబాద్కు బయలుదేరుతున్న అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అక్రమంగా అరెస్టులకు పాల్పడుతోందని సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూరు ఆంజనేయులు విమర్శించారు .సోమవారం తెల్లవారుజామున నారాయణపేట జిల్లాలోని మక్తల్ , మద్దూర్, నారాయణపేట ప్రాజెక్టుల పరిధిలో అంగన్వాడీల ఇండ్ల దగ్గరికి వెళ్లి అక్రమంగా అరెస్టులకు పాల్పడడం దారుణమని విమర్శించారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కనీస వేతనం 18 వేల్ రూపాయలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు .అంగన్వాడీల ఉద్యమానికి భయపడి తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ బడులతో సమానంగా వేసవి ఒంటి పూట అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తామని శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించడం అట్లనే ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడి కేంద్రాలకు కూడా వేసవి సెలవులు ఇచ్చే విషయం ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలపడం అంగన్వాడీల విజయమన్నారు . అయితే ముఖ్యమైన సమస్యలైనా కనీస వేతనము, అట్లనే అంగన్వాడిలా ఉనికికే ప్రమాదం కలిగించే ప్రీ ప్రైమరీ స్కూలు బయటి వారికి అప్ప చెప్పడం, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని రద్దు చేయడం ,రిటర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలకు పెంచడం తదితర ముఖ్యమైన సమస్యలు పరిష్కారం చేసే విషయంలో ప్రభుత్వం మాట్లాడకపోవడం అన్యాయం అన్నారు. తమ న్యాయమైన సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని,
అక్రమంగా అరెస్టు చేసిన అంగన్వాడి టీచర్లను హెల్పర్లు ను సిఐటియు నాయకులను పోలీసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నారాయణపేట జిల్లా అధ్యక్షురాలు శివకుమారి మాగనూరు మండల అధ్యక్షురాలు రామలింగమ్మ పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాద అమెరికా చర్యలు ప్రతి ఒక్కరు ఖండించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు**




**మన మహతి న్యూస్ ప్రతినిధి.** అమరచింత ప్రపంచ సామ్రాజ్యవాద అమెరికా తీరును నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలోని పి ఐ జెండా కట్ట వద్ద ఆ పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని దేశాలు ఆయా రాజ్యాంగం అనుసరించి అధ్యక్షులను ఎన్నుకుంటాయని ఇది గిట్టని అమెరికా దేశాలపై దాడులు చేస్తూ ఆ దేశ అధ్యక్షులను చంపడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మోడీ తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక విధానాలు చిన్న భిన్నమవుతున్నాయని ఆరోపించారు. ప్రపంచ దేశాలపై ఎగుమతుల దిగుమతుల సుంకాలను విధిస్తూ ఆ దేశాల ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేస్తున్న అమెరికా దుచర్యలను మానవతావాదులు ఖండించాలని అన్నారు. యుద్ధం వల్ల నిత్యవసర సరుకుల ధరలు ఒకటికి రెండింతలు అమాంతం పెరిగిపోయి కార్మికులు కర్షకులు రైతులు వ్యవసాయ కార్మికులకు వచ్చే వేతనాలు ఏ మూలకు సరిపోవని అన్నారు. యుద్ధం వల్ల అనేకమంది చనిపోగా భారతదేశం కి చెందిన ఐదు మందిని చనిపోయారని ఈ ప్రపంచ శాంతికి విగాథం కలిగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం. మోడీకి మిత్రుడు అని చెప్పుకుంటున్న ట్రంపు మన దేశంపై ఎగుమతులు దిగుమతులపై సుంకాలు వేశారని ఇది మోడీకి తెలిసిన విషయమే అయినప్పటికీ మోడీ డోనాల్డ్ ట్రంప్ కు మోకరిల్లాడని ఆరోపించారు. సమస్యలను కలిసి పరిష్కరించుకోవాలని దానికి విరుద్ధంగా ఆయా దేశాల అధ్యక్షులను చంపడాన్ని సిపిఐ తీవ్రంగా. యుద్ధం వద్దని ప్రపంచ శాంతి వర్ధిల్లాలని యుద్ధం ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల అధ్యక్షులు అబ్రహం, నాయకులు శ్యాంసుందర్ భాస్కర్ లక్ష్మీనారాయణ సౌలు తోపాటు సిపిఐ నాయకులు కార్యకర్తలు

# ఇఫ్తార్ విందు ల్లో పాల్గొన్న టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.

**- కొండాపూర్ మండలం మల్కా పూర్, సంగారెడ్డి మున్సిపాలిటీ పోతి రెడ్డిపల్లి 11,12 వార్డుల్లో జరిగిన**





**సంగారెడ్డి, మార్చ్ 16,మన మహతి న్యూస్ :** ఈరోజు సంగారెడ్డి నియోజకవర్గం లో జరిగిన పలు ఇఫ్తార్ విందుల్లో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. కొండాపూర్ మండలం మల్కా పూర్ లో జరిగిన ప్రభుత్వ ఇఫ్తార్ విందు లో నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మల్కా పూర్ సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ ప్రవీణ్ లతో పాటు సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణంలోని 11వ వార్డు మసీదు వద్ద మాజీ వార్డు కౌన్సిలర్ గడ్డం సరిత--తులసి రామ్ ఆధ్వర్యంలో దావత్--ఇ--ఇఫ్తార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ కార్యక్రమానికి స్థానిక ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉపవాస విరమణ చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ు+××జ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం సోదరభావం, సహనం, పరస్పర గౌరవం, సేవా భావాన్ని పెంపొందించే పవిత్ర కాలమని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, సఖ్యతతో జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ ఇస్తుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షఫీ, జైపాల్ రెడ్డి, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, యువకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన











**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ మార్చి 16**
శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న "గాంధీ శిల్ప బజార్" హస్తకళా కారుల ఎక్సిబిషన్ లో ఏర్పాటు చేసిన హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి . ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మీనాక్షి కూచిపూడి కళా నిలయం గురువు శ్రీమతి మీనాక్షి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణపతి కౌతం, పుష్పాంజలి, పలుకే బంగారమాయె, బ్రహ్మాంజలి, ఇదిగో భద్రాద్రి, ఇట్టి ముద్దులాడి బాలుడు, నాగేంద్ర హారయా , చక్కని తల్లికి, అదిగో అల్లదిగో, నారాయణతే, అష్టలక్ష్మి , గరుడ గమన, లలిత హారతి అంశాలను సాత్విక, హిమాన్య, అనూష, అక్షర, నిహారిక, తమోగుణ, దర్శిని, సహస్ర , చిన్మయి, భవ్య, హారాణిక, భారతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**-- రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు**

**మన మహతి న్యూస్ -- కొత్తగూడెం**
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేజీబీవీ, యుఆర్ఎస్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. దశలవారీ ఆందోళనలో భాగంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్, అమరవీరుల స్థూపం మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలికల పాఠశాలల్లో పనిచేస్తున్న కేజీబీవీ, యుఆర్ఎస్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పనిచేస్తున్న పోస్టులకు తగిన కనీస వేతనాలు చెల్లించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగా అన్ని రకాల సెలవులు వర్తింప చేయాలని కోరారు. అదేవిధంగా సీఆర్పీలు, ఎమ్మార్పీ సిబ్బందికి కనీస వేతనాలతో పాటు టీఏడీఏలు చెల్లించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులరైజ్ చేయాలని తెలిపారు. కేజీబీవీ ఎస్ఓలను ప్రిన్సిపల్స్‌గా, పీజీసీఆర్టీలను జూనియర్ లెక్చరర్లుగా, సీఆర్టీలను స్కూల్ అసిస్టెంట్లుగా గుర్తించి తగిన బేసిక్ పే ఇవ్వాలని కోరారు. హాస్టళ్ల నిర్వహణ కోసం కేర్ టేకర్లను నియమించాలని, కేజీబీవీలకు ఇంటర్నెట్ చార్జీలు మంజూరు చేయాలని, మిస్ చార్జీలు ముందుగానే విడుదల చేయాలని కూడా డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రాజయ్య, జిల్లా కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.కృష్ణ, భూక్యా కిషోర్ సింగ్, జిల్లా కార్యదర్శులు హథిరాం, డి.తావూరియా, ఎం.పద్మారాణి, డి.దాసు, మండల బాధ్యులు ఎం.రాందాస్, రాజారావు, లక్ష్మ, జానకి, ఆడిట్ కమిటీ సభ్యులు జి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# మేడ్చల్ వారి ఆధ్వర్యంలో "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్" పై అవగాహన కార్యక్రమం.








**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహతి న్యూస్ మార్చి 16 ప్రతినిధి :-**
99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ప్రాంతీయ కార్యాలయం, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్" పై అవగాహన కార్యక్రమం కూకట్పల్లి లోని రిషి యుబిఆర్ ఉమెన్స్ కాలేజ్‌లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ శ్రీ బి. రాజేందర్ గారు పాల్గొని ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే హానికారక ప్రభావాలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు మరియు జీవ వ్యవస్థలకు కలిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి పాటించాల్సిన నియమాలు మరియు ప్రత్యామ్నాయ మార్గాల గురించి వివరించారు. సుమారు 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు మరియు కొంతమంది విద్యార్థులు ప్రసంగించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. విద్యార్థులు చాలా చురుకుగా ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై క్విజ్ ప్రశ్నల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు శ్రీమతి భార్గవి , తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజనీర్ శ్రీ బి. రాజేందర్ మరియు వారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు మరియు అధ్యాపకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లీప్ స్పేస్ పై గీతంలో శిక్షణ

**- ప్రధాన వక్తగా పాల్గొన్న ఎల్సెవియర్ కస్టమర్ సక్సెస్ మేనేజర్ శివాలికా వర్మ.**



**సంగారెడ్డి,మార్చ్ 16,మన మహతి న్యూస్ :**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విజ్ఞాన వనరుల కేంద్రం (కే.ఆర్.సీ. లేదా గ్రంథాలయం) ఆధ్వర్యంలో సైన్స్ డైరెక్ట్ ఏఐ సాధనం, లీప్ స్పేస్ పై ఒకరోజు ఆన్ లైన్ శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పరిశోధకుల పండిత సాహిత్యాన్ని మరింత సమర్థవంతంగా కనుగొని, విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. ఎల్సెవియర్ కస్టమర్ సక్సెస్ మేనేజర్ శివాలికా వర్మ ఈ కార్యక్రమంలో ప్రధాన శిక్షకురాలిగా వ్యవహరించారు. అధునాతన సాహిత్య ఆవిష్కరణ, పరిశోధన అంతర్దృష్టులు, విద్యా సహకారం కోసం సైన్స్ డైరెక్టర్ ఏఐ ఆధారిత ప్లాట్ ఫామ్ లీప్ స్పేస్ ను ఉపయోగించడంపై ఆమె ఆచరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందించారు. ఇందులో భాగంగా, లోతైన పరిశోధన అంతర్దృష్టులను రూపొందించడానికి స్కోపస్ డేటా, సైన్స్ డైరెక్టర్ పూర్తి-టెక్స్ట్ వనరులను ఈ సాధనం ఎలా ప్రభావితం చేస్తుందో ఆమె వివరించారు. అంశాలను అన్వేషించడం, నిపుణులను కనుగొనడం, నిధుల లభ్యత వంటి కీలక అంశాలు ఈ శిక్షణలో ఉన్నాయి. ఇవి పరిశోధకులు వర్ధమాన పరిశోధనా రంగాలను అన్వేషించడానికి, అలాగే సహకార, నిధుల అవకాశాలను గుర్తించడానికి వీలు కల్పిస్తాయి. అంశాల అన్వేషణలో భాగంగా, సాలిడ్-స్టేట్ బ్యాటరీ టెక్నాలజీలో పరిణామాలు, మానవ ఆరోగ్యంపై మైక్రోప్లాస్టిక్ ల ప్రభావం చుట్టూ తలెత్తుతున్న ప్రశ్నలు, సీఆర్ఐఎస్పీఆర్ జన్యు సవరణలో ఇటీవలి పురోగతులు, చర్చలు వంటి ప్రస్తుత పరిశోధనాంశాలను ఆమె వివరించారు. జనరేటివ్ ఏఐ భద్రత, పీఎఫ్ఏఎస్ కాలుష్యం, నివారణ, అలాగే భారీ భాషా నమూనాల (ఎల్ఎల్ఎం) మూల్యాంకన పరిశోధన వంటి రంగాలలో అగ్రశ్రేణి రచయితలు, పరిశోధకులను గుర్తించడంపై శివాలికా మార్గనిర్దేశం చేశారు. వ్యవసాయంలో ప్రారంభ దశ పీఎఫ్ఏఎస్ పరిశోధనకు మద్దతు ఇచ్చే సంభావ్య గ్రాంట్లను, మైక్రోప్లాస్టిక్స్, మానవ ఆరోగ్యంపై అధ్యయనాలు, ఓపెన్ సైన్స్, పరిశోధన మౌలిక సదుపాయాలను ప్రోత్సహించే చొరవలను గుర్తించడంలో పరిశోధకులకు సహాయపడే 'ఫైండ్ ఫండింగ్ ఫీచర్'ను కూడా ఆమె వివరించారు. తొలుత, గీతం చేపడుతున్న పరిశోధనా ప్రాజెక్టులకు ఎల్స్ వియర్ ఎలా మద్దతు ఇస్తోందీ ఆ సంస్థకు చెందిన ప్రణవ్ శుక్లా వివరించారు. గీతంలోని వివిధ విభాగాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. కే.ఆర్.సీ. డైరెక్టర్ ఎస్.పి.ఏ. బాలసుబ్రమణియన్, ఉప గ్రంథపాలకుడు కె. రామకృష్ణల పర్యవేక్షణలో ఈ ఆచరణాత్మక ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, సహాయ గ్రంథపాలకుడు కె. దుర్గాప్రసాద్ సమన్వయం చేశారు.

## ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల (125) దరఖాస్తులను డిప్యూటీ కలెక్టర్ మాలతితో కలిసి జిల్లా అధికారుల స్వీకరించారు.








**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహతి న్యూస్ మార్చ్ 16 ప్రతినిధి :-**
ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాలతి అధికారులను ఆదేశించారు.
సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల (125) దరఖాస్తులను డిప్యూటీ కలెక్టర్ మాలతితో కలిసి జిల్లా అధికారుల స్వీకరించారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుజాత, ఎఫ్ ఒ జి సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రమణమూర్తి, డిఆర్డిఎ సాంబ శివ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసంలో ఫిత్ర దానానికి గల్లా డబ్బులు ఇచ్చిన చిన్నారి అఫాన్ జైదీ



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ఫిత్ర దానానికి తన గల్లాలో దాచిన డబ్బులను అందజేసిన చిన్నారి అఫాన్ జైదీ అందరి ప్రశంసలు పొందాడు. ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఉపదేశించినట్లుగా పేదలు కూడా రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఫిత్రా దానం చేయాలని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం గ్రామంలో రామవరం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సుమారు 50 మంది పేద ముస్లిం కుటుంబాలకు ఖర్జూరాలు, మాంసం, బియ్యం తదితర ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్తఫా పర్వీన్ మనవడు, అమన్--రేష్మల కుమారుడు 6 సంవత్సరాల అఫాన్ జైదీ గత నాలుగేళ్లుగా గల్లాలో దాచిన డబ్బులను ఫిత్ర దానంగా అందజేయడం అందరినీ ఆకట్టుకుంది. చిన్నతనం నుంచే సేవాభావం చూపుతున్న అఫాన్ జైదీని గ్రామస్తులు అభినందించారు.

## కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి లో దివ్యాంగుల హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయాలి

**- మేకల అశోక్ కుమార్ ముదిరాజ్**




**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ మార్చ్ 16**
కొండాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోదివ్యాంగుల హక్కు చట్టం 2016 బోర్డు ర్యాంపులు ఏర్పాటు చేయాలని శేరిలింగంపల్లి దివ్యాంగుల సమైక్య సంఘం అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్. కొండాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్. చంద్ర కృష్ణ కి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఆసుపత్రిలో దివ్యాంగులకు సంబంధించిన 2016 హక్కు చట్టం బోర్డు ర్యాంపులు ఏర్పాటు చేయాలని యు డి ఐ డి క్యాంప్ ఉన్న రోజు దివ్యాంగులకు అనుకూలంగా వీల్ చైర్స్ ఉంచాలి అన్నారు. త్రాగడానికి మంచినీళ్ల సౌకర్యం కల్పించి ఐదు రూపాయల భోజనం ఇందిరమ్మ కాంటీన్ పెట్టించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ వెంకటేష్ దరుగుపల్లి రాజు మా దేవి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ--నవభారత్ జంట నగరాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు వినతి



**మన మహతి న్యూస్ పాల్వంచ** పాల్వంచ మరియు నవభారత్ జంట నగరాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ అనిల్ నాయక్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. మార్కెట్ ప్రాంతాలు, పాఠశాలల సమీపాలు మరియు ప్రధాన రహదారుల వద్ద అనధికార పార్కింగ్, రోడ్డు పక్కన వ్యాపారాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేసి నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో నో--పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు.

## రమేష్ నాయక్ అఖిల నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్, లావుడియా పల్లవిరాజు నాయక్, బిజెపి నాను నాయక్.



**హనుమకొండ జిల్లా మార్చి 16 మహతి న్యూస్**

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం నివాసి లావుడియా వీరమ్మ బొజ్జ కుమారుడు రమేష్ నాయక్, గుగులోతు లలిత సారయ్య కుమార్తె అఖిల వివాహ మహోత్సవానికి ఎల్లమ్మ గుడి దగ్గర హుస్నాబాద్ కె.జె.ఆర్ గార్డెన్ లో హాజరై శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్, లావుడియా పల్లవి రాజు నాయక్,లావుడియా వనిత గోవర్ధన్, బిజెపి రాష్ట్ర నాయకుడు నాను నాయక్, మురళి నాయక్, బోడ బాలమణి రాజేందర్, భూక్య సునీత మోహన్ నాయక్, నీలా శ్రీను, అరుణ నగేష్ రాజేందర్, వెన్నెల నరేష్, ప్రమోద్, విమల జట్ మాల్, పులి రాజు, మీసేవ కిషోర్, లోకేష్, అరుణ్, రాజు, తిరుపతి, కమల హరి సింగ్, చుక్కి శుక్లా నాయక్, ప్రతాప్, మంజీ, కిషన్, అజ్మీరా వెంకటేష్, తిరుపతి, బిల్డర్ రాధా రాజు నాయక్, పావని వెంకన్న, ఝాన్సీ యాకుబ్, రజిత రవీందర్, మొదలైన ముఖ్య నాయకులు పాల్గొని రమేష్ అఖిలను దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది....

## రంజాన్ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు టి.ఎన్.ఆర్ ట్రస్ట్ తోఫా కిట్స్ పంపిణీ



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ కూలీ లైన్లో 79 మంది పేద ముస్లిం మైనార్టీ కుటుంబాలకు 14 రకాలతో కూడిన రంజాన్ తోఫా కిట్స్‌ను టి.ఎన్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సీనియర్ సభ్యులు నారాటి ప్రసాద్, 55వ డివిజన్ కార్పొరేటర్ సింగర్ హరిహరన్, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్, మాజీ కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి, ట్రస్ట్ ఆర్గనైజర్స్ తాండ్ర నాగబాబు, రాము, పుల్లారావు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టి.ఎన్.ఆర్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని, ముస్లింలతో పాటు హిందూ, క్రైస్తవుల పండుగల సందర్భంగా కూడా పేదలకు సహాయం అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ అధినేత తాండ్ర వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వశీ 6.గ్యారంటీలు అమలు.చేయాలని



**మన మహతి. న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా** కృష్ణ మండలం.బీజేపీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు సేవ్ తెలంగాణ కార్యక్రమం లో భాగంగా బీజేపీ క్రిష్ణ మండల శాఖ ఆధ్వర్యంలో నల్లే నర్సప్ప అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి విస్మరించిన సందర్భంగా వెంటనే హామీలు అమలు చేయాలనీ క్రిష్ణ మండల కేంద్రంలోని తహసీల్దార్ కు మెమోరాండం సమర్పించనైనది. కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు జి శ్రీనివాస్ లు,ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర మాజీ ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్,చేగుంట సర్పంచ్ సంజీవ్ రెడ్డి గౌడ, ఉపసర్పంచ్ విజయ్ గౌడ, మండల ఉపాధ్యక్షులు డీకే కిష్టప్ప, మాజీ సర్పంచ్ గుంతల్ హన్మంత్రాయ, సీనియర్ నాయకులు జెంసేర్ నర్సింగప్ప, నర్సింహా చారి,కార్యదర్శి గురుపు మల్లేష్,టీ బాలరాజ్,మాజీ ఉపసర్పంచ్ లు బి శంక్రప్ప, కుమ్మరి తిమ్మప్ప,నల్లే సాయిబాన్న,తాయప్ప గౌడ్,జింకల్ నాగప్ప, మాల దేవిందరప్ప,బాలు,బూత్ అధ్యక్షులు పంతిగి చిన్న,మనివర్ధన్, జనార్ధన్ గౌడ్, అలిగేరి శివాజీ,పల్లె రమేష్,జాల తిప్పయ్య, కుస్నీ కర్రెప్ప, కంద్రాయ్ రాజు, కావాలి బస్వరాజ్,గుండెల మహేష్,తదితరులు పాల్గొన్నారు

# తిరువూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.17**

అమరజీవి పొట్టి శ్రీరాములు 125.వ జయంతిని తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.ఆయన ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం 58.రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షను చేసి ఆయన తన ప్రాణాలను తెలుగు ప్రజల కొరకు అర్పించిన గొప్ప త్యాగమూర్తి అని,ఆయన మరణం తో దేశం లోనే మొట్టమొదటి భాషాప్రయుక్త రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు జరిగినదని,భాషాప్రయుక్త రాష్ట్రాల పితామహుడని,తెలుగు ప్రజలకొరకు ఆయనచేసిన త్యాగం గూర్చి తిరువూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాశరావు కీర్తిస్తూ,ఆయన ఈ దేశానికి,రాష్ట్రానికి,చేసిన సేవలను గూర్చి,అదేవిధంగా ముఖ్యంగా నేటి యువతరం అలాంటి మహోన్నతమైన నాయకులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని



తెలుపుతూ ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో తిరువూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు కొత్తగుండ్ల గోపాలకృష్ణ,ఇజ్జాడ జగన్నాథం, పర్వతం రామారావు, కె ఎల్.రావు,చావుల రంగయ్య,కొంగల ఆదాం, గరికపాటి నరసింహారావు, దుగ్గిరాల జయరాజు తదితరులు పాల్గొనినారు.

# శాసన సభ్యుని కార్యాలయము నందు శాసనసభ్యులు ఆదేశాల మేరకు - అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 17**

తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకుతిరువూరు నియోజకవర్గం శాసనసభ్యులు వారి కార్యాలయం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు 125.వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడని,గాంధేయవాదిగా స్వాతంత్ర్య ఉద్యమంలో, హరిజనోద్ధరణలో చురుగ్గా పాల్గొన్న ఆయన తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసి,భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణమయ్యారని గుర్తు చేసిన పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు బొమ్మసాని మహేష్పొట్టి శ్రీరాములు చెన్నైలో గురవయ్య,మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారని, చిన్నతనంలోనే ఉద్యోగానికి రాజీనామా చేసి,మహాత్మా గాంధీ బోధించిన సత్యం,అహింస, హరిజనోద్ధరణ మార్గంలో నడిచారని గుర్తు చేసిన ఆర్యవైశ్య నాయకులు భూమా సురేష్అమరజీవి పొట్టి శ్రీరాములు ఉప్పు సత్యాగ్రహం,క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలు శిక్ష అనుభవించారని,ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం మద్రాసు నుండి తెలుగు రాష్ట్రాలను వేరు చేయాలని,ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం,పొట్టి శ్రీరాములు 1952.అక్టోబర్ 19.న ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారని



సీనియర్ నాయకులు డాక్టర్ జయసింహా తెలిపారు.పొట్టి శ్రీరాములు 58.రోజుల సుదీర్ఘ దీక్ష తర్వాత,1952 డిసెంబరు 15.న అమరజీవిగా త్యాగనిరతి కనబరిచారని, ఆయన త్యాగం వల్ల 1953.లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని, ఆయన గౌరవార్థం హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గా నామకరణం చేశారని తెలియజేసిన తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ ఆకుల దుర్గ ప్రసాద్,అమరజీవి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర గురించి, అమరావతిలో పొట్టి శ్రీరాములు 58.అడుగుల కాంస్య విగ్రహం కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తిరువూరు అభివృద్ధి చెందుతుందని తెలియజేసిన ఆర్యవైశ్య నాయకులు దూపకుంట్ల రామకృష్ణపొట్టి శ్రీరాములు జయంతి వేడుక శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషం అని,పొట్టి శ్రీరాములు గురించి మనమే కాదు మన పిల్లలు కూడా తెలియజేసి ఆయన ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన కృషిని మర్చిపోకుండా స్మరించుకుంటూ ఉండాలని కోరిన మహిళా నాయకురాలు భూమా స్వాతిఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు,పట్టణ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# కీసర డివిజన్--1లో దోమల బెడద... వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలి

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మార్చి 16,**

కీసర సర్కిల్ పరిధిలోని కీసర ఉమ్మడి గ్రామంతో పాటు అంకిరెడ్డిపల్లి, చీర్యాల, యాద్గర్‌పల్లి, తిమ్మాయిపల్లి, నర్సంపల్లి గ్రామాలలో తీవ్రంగా పెరిగిన దోమల సమస్యను వెంటనే అరికట్టాలని కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కీసర సర్కిల్--1 ప్రజల తరపున ఆయన డిప్యూటీ కమిషనర్ వసంత మేడంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామపంచాయతీ పాలనలో సర్పంచులు, సెక్రటరీలు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫాగింగ్ యంత్రాల ద్వారా ప్రతి వీధిలో దోమల నివారణ చర్యలు చేపట్టేవారని తెలిపారు. దీంతో దోమల సమస్యను కొంతవరకు నియంత్రణలో ఉంచగలిగామని పేర్కొన్నారు.అయితే ప్రస్తుతం ఈ గ్రామాలను గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం చేసిన తర్వాత దోమల నివారణ చర్యలు సరైన విధంగా చేపట్టడం లేదని ఆయన




ఆరోపించారు. ఫాగింగ్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించకపోవడంతో దోమల సంఖ్య విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.దోమల కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు జ్వరాలు, వైరల్ వ్యాధులతో బాధపడుతున్నారని, ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కీసర డివిజన్--1 పరిధిలో వెంటనే ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు.అదేవిధంగా కాలువలు, చెత్త నిల్వలు, నిల్వ నీటి ప్రాంతాలను శుభ్రపరిచి దోమల పెరుగుదలను నియంత్రించేందుకు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# పాల్వంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యం లో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా16-03-2026 నాడు పాల్వంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పూలమాలంకృతం చేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు చలవాది ప్రకాష్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త,ఇంజనీర్,ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక పితామహుడు, ఆయనకు అమరజీవి అని బిరుదు లభించింది. హరిజనులకు, దళితులకు,ఆలయ ప్రవేశం కల్పించడానికి వారు నిరాహార దీక్ష చేపట్టారు.అహింస మార్గాల ద్వారా విజయం సాధించారు.తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన అప్పటి మద్రాసులో 58 రోజులు నిరాహారదీక్ష ప్రారంభించారు, డిసెంబర్ 15 1952న ఆయన మరణంతో భారీ నిరసనలు చెలరేగాయి,దీని ఫలితంగా అక్టోబర్ 1 1953న కర్నూలు రాజధాని గా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది.ఆ ఆంధ్ర రాష్ట్రం నుండి మనకి తెలంగాణ రావడానికి మార్గం అయింది.అలానే వారు ఉప్పు సత్యాగ్రహం మరియు క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా



పాల్గొన్నారు.బ్రిటిష్ పాలలో అనేకసార్లు జైలు శిక్షను అనుభవించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ ఆర్యవైశ్య మండల అధ్యక్షులు చలవాది ప్రకాష్, ఆర్యవైశ్య మహాసభ మహిళా నాయకులు పెండ్యాల రోజాలక్ష్మి, ఆర్యవైశ్య మండల నాయకులు గూడెపు శ్రీనివాస్, కంటాల జగదీష్,గర్రె శివ,వంకదారు ఇందిరా,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రతిమ,శ్రీనివాస్, సంగమేశ్వరరావు, బి.వి.ఎస్.ఎన్. మూర్తి, తాటి శ్రీనివాస్,ఉప్పల వెంకటేశ్వర్లు, పండ్ల కొట్టు వెంకన్న తదితరులు పాల్గొన్నార

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి : పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 16 :**
ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య అన్నారు.
సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తో పాటు పాలనాధికారి బి. ప్రకాష్ కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ పట్టణం చెందిన గెల్లు కేతమ్మ వృధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తెలిపారు. అంతర్గం గ్రామానికి చెందిన కొంకటి స్వరూప గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల యూనిఫాం కుట్టించే టెండర్ ఇవ్వాలని



కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యా శాఖ అధికారికి రాస్తూ పరిశీలించాలని తెలిపారు. ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన తాండ్ర సుమన్ గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎలాంటి పన్ను లు చెల్లించకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బృంద ఫంక్షన్ హాల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేయగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారి గంగయ్య తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బైండ్ వార్ లను ఉల్లంఘించిన రౌడీ షీటర్లకు పిడి యాక్ట్ విధించాలని - ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసిన

**- మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి - ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ - మెహర్ బాబా!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.17**
తిరువూరు మండల పరిధిలో తిరువూరు పట్టణంలో మోస్ట్ రౌడీషీటర్లు,బ్లాక్ మెయిలర్,హనీ ట్రాపర్లు,ప్రభుత్వం విధించిన బైండ్ వార్లను ఉల్లంఘించిన ప్రతి ఒక్కరికి పిడి యాక్ట్ విధించాలని అవసరమైతే శాంతిభద్రతల కోసం నగర బహిష్కరణ కూడా విధించాలని మండల మెజిస్ట్రేట్ వారికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాది చేసిన మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా వాసం ఈ సందర్భంగా గతంలో కూడా ఈ విషయంపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ వార్లకు ఇదే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు అందించామని ఈ ఫిర్యాదులను తిరిగి మరల పోలీస్ అధికారులకు పై ఉన్నత అధికారులు పంపిస్తే తిరువూరు పోలీస్ అధికారులు అటువంటి షీటర్లకు,బ్లాక్మెయిలర్ కు సహకరిస్తూ వారు చేసిన అరాచకేయాలకు ముసుగు వేస్తున్నారని మండల మేజిస్ట్రేట్ వారికి వివరించిన మెహర్ బాబా

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలని సింగరేణి అధికారులకు వినతి

**= మజ్జిగ ప్యాకెట్లు మంచినీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించాలని విజ్ఞప్తి**




**పెద్దపల్లి/గోదావరిఖని, మార్చి16 :**




వేసవి ఎండల దృష్ట్యా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పనివేళలు మార్చాలని సింగరేణి ఆర్ జీ వన్ ఎస్ ఓ టు జి ఎం చంద్రశేఖర్, సివిల్ డీజీఎం వరప్రసాద్, ఫారెస్ట్రీ మేనేజర్ బానోత్ కర్ణ లకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ శనగల శ్రీనివాస్ మాట్లాడారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల వేడితో కాంట్రాక్ట్ కార్మికులు వడదెబ్బకు గురవుతున్న పరిస్థితి ఉన్నదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు పనివేళలో మార్చడంతో పాటు మజ్జిగ ప్యాకెట్లు, చల్లటి మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించాల్సిన సింగరేణి యాజమాన్యం ఆ దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేసవిని తట్టుకునే విధంగా తగు రక్షణ చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పని వేళలు మార్చే విధంగా తగు చర్యలు తక్షణమే తీసుకోవాలని సింగరేణి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ పునఃనిర్మాణానికి కీసర మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్ రూ.10 వేల విరాళం

**- ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మార్చి 16**
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకులోనిగుట్టలో వేంచేసి ఉన్న హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయ పునఃనిర్మాణ కార్యక్రమాలకు భక్తులు ముందుకు వచ్చి సహకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కీసర మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్ దేవాలయ పునఃనిర్మాణ సేవ కోసం రూ.10,000 విరాళాన్ని దేవస్థానానికి అందజేశారు.దేవస్థానం నిర్వాహకులు దాతకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, స్వామివారి ఆశీస్సులు ఆయనకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలు భక్తుల సహకారంతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఆలయ పునఃనిర్మాణం పూర్తయ్యేలా మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. వెంకులోనిగుట్టలో ఉన్న ఈ పురాతన దేవాలయానికి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారినిదర్శించుకుంటున్నారు. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు దేవస్థాన ప్రతినిధులు తెలిపారు. దేవాలయ పునఃనిర్మాణానికి భక్తులు, దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే వెనక్కి తీసుకోవాలి : ఐఎఫ్టీయు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ






**పెద్దపల్లి బ్యూరో, మార్చి 16 :**
భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నాలుగు లేబర్ కోడ్స్ ను తక్షణమే పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ కు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను 2019-20 మధ్యకాలంలో పార్లమెంట్ చేత ఆమోదింప చేసుకొని 2025 నవంబర్ 1న నోటిఫై చేసిందని నోటిఫై చేసిన కోడ్స్ ను 2026 ఏప్రిల్ ఒక నుండి అమల్లోకి తెస్తామని ప్రకటించిందని ఈ పరిస్థితుల్లో దేశ కార్మిక వర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకమైవని వారి మౌలిక హక్కులు అననానికి దోహదం చేసే లేబర్ కోడ్స్ ను పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ మేరకు డిమాండ్ చేశారు.
ఈనెల 16 నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్స్ ను అమలు చేయమని తీర్మానం చేసి కేంద్రానికి కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న కార్మిక చట్టాలలో 29 రకాల కార్మిక చట్టాలను క్రోడీకరించి నాలుగు లేబర్ కోర్సును రూపొందించిన విషయం తెలిసిందేనని లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే గత చట్టాల్లో ఉన్న అరాకొర కార్మిక వర్గ ప్రయోజనాలు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందకుండా పోతాయని కార్మికుల మౌలిక జీవనాధార హక్కులైన కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం, 8 గంటల పని దినం సమ్మె చేసే హక్కు యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కు యాజమాన్యంతో కానీ ప్రభుత్వంతో కానీ నెగోషియేషన్ జరిపే హక్కులకు దూరమయ్యే ప్రమాదం తీవ్రంగా పొంచి ఉందని కోట్లాదిమంది కార్మికులు లేబర్ కోడ్స్ వలన కార్మికుల జాబితా నుండి తొలగించబడతారన్నారు. కార్మికులు వారి పని స్థలాల్లో తగిన రక్షణ భద్రత లేక అనేకమంది మృత్యువాత పడుతున్న విషయం తెలిసిందే పాత చట్టాల్లో ప్రమాదకరమైన పరిశ్రమల్లో తనిఖీ వ్యవస్థ ద్వారా పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉంటూ వచ్చిన కానీ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న అరకు పర్యవేక్షణకు ఉన్న తనిఖీ వ్యవస్థను ఎత్తివేసారని వేతనాల చెల్లింపు, కనీస వేతనం అమలు సమాన పనికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న రాజ్యాంగ నిర్దేశపు ఆదేశాన్ని సుప్రీంకోర్టు తీర్పును బేకాతర చేస్తున్న పరిస్థితుల్లో రూపొందించిన వేతన కోడ్ ఈ పరిస్థితులకు మరింత తోడు తోడ్పాటు అందిస్తుందనీ అందువలన కార్మిక వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఈ లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద తగిన స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శి బి అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, ఐ రాజేశం, ఎం దుర్గయ్య, ఎం కొమరయ్య, అరుణోదయ రాష్ట్ర నాయకులు బతుకుల రాజన్న, డీ బుచ్చమ్మ,డి రాజేశం, ఎం కాంతయ్య, కే ఎల్లయ్య, పెరిక వెంకటస్వామి, ఆర్ రాయమల్లు, శోభన్ బాబు, కే మల్లేష్ , ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనగర్ కాలనీ సర్పంచ్ బానోత్ రాణి, అశోక్ నగర్ కాలనీ సర్పంచ్ జర్పుల దేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కేశవరావు, వార్డ్ మెంబర్ లగడపాటి రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈద్గా ను సందర్శించిన మేయర్ మహంకాళి స్వామి







**పెద్దపల్లి/గోదావరిఖని, మార్చి 16 :**
రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 4 ఇంక్లైన్ ఈద్గాను రామగుండం నగరపాలక మేయర్ మహంకాళి స్వామి సందర్శించారు. రానున్న పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఈద్గా వద్ద అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈద్గా ప్రాంగణంలో శుభ్రత, తాగునీటి సదుపాయం, లైటింగ్, పారిశుధ్య ఏర్పాట్లు, పార్కింగ్ వంటి అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రంజాన్ పవిత్ర మాసం ముస్లిం లకు ఎంతో ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగి ఉందని, ఈ సందర్భంగా వారు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించుకునే విధంగా ప్రభుత్వం మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు అన్ని విధాలుగా సహకరిస్తారని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే ఎల్లప్పుడూ మైనార్టీల అభ్యున్నతికి కట్టుబడి ఉంటారని, వారి సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అండగా నిలుస్తారని చెప్పారు. అదేవిధంగా రామగుండం నియోజకవర్గంలోని అన్ని ఈద్గాల అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ముస్లింలకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, మైనార్టీ నాయకులు, మసీదు కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి: టి ఎస్ యు టి ఎఫ్ డిమాండ్




**మన మహతి న్యూస్ ఖమ్మం** టి ఎస్ యు టి ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కనీస వేతనం మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య కార్డులు మరియు అన్ని రకాల సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని మాట్లాడుతూ కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులేనని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రతి సంవత్సరం వేతన పెంపు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 20న నిర్వహించే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నిరసన అనంతరం ఉద్యోగుల సమస్యలపై విజ్ఞాపన పత్రాన్ని కలెక్టరేట్ అధికారులకు సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు నాయకులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com